PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 264 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 20 సెప్టెంబర్ 2025


## నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు




## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి




# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

- కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు
- ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం
- కెసిఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి
- కాళేశ్వరంపై సిబిఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- సిఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్





**న్యూఢిల్లీ,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని మిగతా2లో...

# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

- భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది
- డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి
- ఉమ్మడి ఎపిలో అధికా ప్రాజెక్టులు తానే ప్రారంభించా...
- నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా..
- నదుల అనుసంధానానికి తాము సిద్దంగా ఉన్నాం
- నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన



**అమరావతి,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు- తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు మిగతా2లో...

## మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు



### అభివృద్ధి అంటే బీఆర్ఎస్ :మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం మిగతా2లో...

## ఏపీ లికర్ స్కాం కేసులో రూ.38 లక్షలు స్వాధీనం

### ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి






## అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

### మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

**అమరావతి,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల మిగతా2లో...

## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

### ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు






## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

### - సీబీఐకి అప్పగించాలని ఆలోచన

**హైదరాబాద్,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు మిగతా2లో...



## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బిసిలను మోసం చేసిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న విమర్శించారు. హన్మకొండలోని హరిత కాకతీయలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులో పక్కా మోసం కనిపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రతియేటా రూ.20 వేల కోట్ల పేరు చెప్పి తొలి బడ్జెట్‌లో రూ.9,200 కోట్లు పెట్టి రూ.2,100 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు పది అంశాలతో డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌ను జాతిపిత చేయాలని, కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగతా2లో...

# నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం



### వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

మిగతా2లో...



## తుమ్మడిహట్టిపై హరీష్ అబద్దాలు

### అంచనాలే వయకుండానే బడ్జెట్ లెక్కలా

### అతి తెలివితేటలు వద్దని ఉత్తమ్ ఎద్దేవా

**హైదరాబాద్,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** తుమ్మడిహట్టి బ్యారేజ్, చేవెళ్ల-ప్రాణాహిత బ్యారేజ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,. అయితే ఇప్పటి వరకు అంచనాలపై ఎలాంటి లెక్కలు సిద్ధం చేయలేదని మంత్రి ఉత్తమ్ అన్నారు. దీనిపై అబద్దపు లెక్కలు కట్టిన హరీష్ రవు తీరుపై మంత్రి మండిపడ్డారు. మిగతా2లో...

# ఏపీ లికర్ స్కాం కేసులో రూ.38 లక్షలు స్వాధీనం

**● ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి**

**హైదరాబాద్,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏపీ మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా గురువారం దేశవ్యాప్తంగా 20 ప్రదేశాల్లో నిర్వహించిన సోదాల వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం వెల్లడించింది.ఏపీతోపాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తంజావూరు, సూరత్, రాయ్‌పూర్, ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో రూ.38 లక్షలతోపాటు బోగస్ ఇన్వాయిస్, రవాణా చలాన్లు, నిందితుల చాటింగ్ రికార్డులు స్వాధీనం చేసుకున్నట్టు వివరించింది. దుబాయ్‌లో తలదాచుకున్న ట్టు అనుమానిస్తున్న నిందితుల కీలక ఆధారాలు దొరికాయని తెలిపింది.

# అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

(మొదటి పేజీ తరువాయి)

ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.

# చిక్కుల్లో రాహుల్‌గాంధీ

**● ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):**ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

# ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)



బిసిలకు ప్రతియేటా లక్ష కోట్ల బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూమిలేని 18 లక్షల బిసి కుటుంబాల్లో ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.అగ్రవర్ణ పేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పారు. సచార్ నివేదిక ఆధారంగా మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అందరికీ ఫలాలు అందిస్తామని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు. స్థానికత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించడం తమ విధానమని పేర్కొన్నారు. దీనికోసం మేధావులు, నిపుణులతో కమిటీ వేసి చర్చిస్తామని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలతో పాటు అగ్రవర్ణ పేదల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ బిసిలకు అన్యాయం చేశాయని మండిపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదం రజనీ కుమార్, సూర్యారావు పాల్గొన్నారు.

# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ- ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయికి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు- ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు- ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు- ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలంలో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె-టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు-, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. దీని ద్వారా 40 టీ-ఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు పూర్తి చేశాం. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ.204 కోట్లతో -టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తి చేస్తాం. గత పాలనలో చిత్తూరు జిల్లాలో ప్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టారు. వైకాపా వర్గీయుల కోసం రూ.2,144 కోట్లతో ప్రాజెక్టు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఎన్‌జీటీ- సుప్రీం కోర్టుకు వెళ్లింది. పనులు నిలిపివేయించిన కోర్టు.. రూ.100 కోట్లు- ఫైన్ వేసి, రూ.25 కోట్లు- కట్టాలని చెప్పింది. వైకాపా నేతలు చేసిన తప్పులకు ప్రభుత్వం రూ.25 కోట్లు- జరిమానా కట్టింది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ- అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు.కేసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

# తుమ్మడిహట్టిపై హరీష్ అబద్ధాలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ తీవ్రంగా స్పందించారు. తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి రూ.35 వేల కోట్లు ఖర్చు అవుతుందని, 4.47 లక్షల ఎకరాలకు ఆయ కట్టు అందుతుందని హరీష్ రావు చేసిన ప్రకటన అసత్యమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితిలో హరీష్ రావు అంచనాలు ఎలా చెబుతారు? ఇది ఆయన అతితెలివి తేటలకు అద్దం పడుతున్నట్లే అని ఉత్తమ్ అన్నారు. హరీష్ రావు చేస్తున్న 35 వేల కోట్ల వ్యయం, 4.47 లక్షల ఎకరాల ఆయకట్టు- ప్రకటనలు అవాస్తవమని, ఇవి పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతోనే చేస్తున్నారని ఆరోపించారు. కానీ హరీష్ రావు లాంటి నేతలు అసత్య ప్రచారం చేయడం తగదు. తెలం గాణ సమాజం ఇలాంటి వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి' అని మం త్రి హెచ్చరించారు. తన ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని, ముఖ్య ంగా రైతు సంక్షేమం పట్ల కట్టు-బడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు.

# నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ-వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్లేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు- చేయాలని తెలపారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు పోవడానికి మ్యాన్ హోల్‌లు ఉండేలా చూసుకోవాలని.. ప్రమాదాలు జరగకుండా అక్కడ జిహెచ్ఎంసి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.విద్యుత్ స్తంభాల, విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ మొబైల్ మెసేజ్‌ల రూపంలో సందేశాలు పంపాలని ఆదేశించారు. తీవ్రత అధికంగా ఉన్నప్పుడు అత్యవసరం అయితేనే బయటకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని అధికారులకు సూచించి, తాగునీటి సరఫరా అయ్యే సమయంలో కచ్చితంగా మంచి నీటి నాణ్యతను పరీక్షించాలని పేర్కొన్నారు.

# దసరా సెలవులు: ప్రైవేటు గురువులకు, విద్యార్థులకు సమాన హక్కులు...

- 21 నుండి పాఠశాలలు
- 28 నుండి కళాశాలలకు..
- ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించింది.
- ప్రైవేటు విద్యా సంస్థలకు కూడా..
- సెలవులు ఇవ్వాలి..
- ముఖ్యంగా ప్రైవేట్ గురువులకి..
- విద్యాధికారులు,ప్రైవేటు విద్యాసంస్థలకు..
- సెలవులు ఇవ్వాలని,సందేశం పంపాలి..
- కలెక్టర్ కూడా చొరవ తీసుకోవాలి.
- సెలవులు ఇవ్వకుంటే, పూర్తి బాధ్యత విద్యాధికారులదే.- విజయ్ కుమార్ నారమళ్ళ ఎంపీటీఎల్ఏ (గురుదక్షిణ) అధ్యక్షుడు.

**కరీంనగర్,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించింది. ఈ సెలవులు ప్రభుత్వ విద్యాసంస్థలకు మాత్రమే వర్తిస్తాయని, ప్రైవేటు విద్యాసంస్థలకు వర్తించవని వార్తలు వస్తున్నాయి. ఇది ప్రైవేటు గురువుల పట్ల వివక్ష చూపడం అవుతుంది. ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్-గురుదక్షిణ మొదటి నుండి ప్రైవేటు గురువులకు సెలవులు ఇవ్వాలని పోరాడుతూనే ఉంది.ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు సెలవుల దినాల్లో గురువులను పిలిపించి ఏదో పని చేయిస్తూ ఉంటారు. విద్యార్థులు లేకుండా గురువులు విద్యాసంస్థకు వచ్చి ఏం చేస్తారు? ముఖ్యంగా మహిళా గురువులకు బతుకమ్మ పండుగ చాలా పెద్ద పండుగ.



ఈ పండుగ రోజుల్లో మహిళలు తమ పుట్టింటికి వెళ్లి ఆనందంగా గడుపుతారు. కానీ ప్రైవేటు విద్యాసంస్థలు సెలవులు ఇవ్వకపోవడం కారణంగా మహిళలు తమ పుట్టింటికి వెళ్లలేకపో తున్నారు. ఇది చాలా బాధాకరం.ప్రభుత్వ విద్యాసం స్థలకు సెలవులు ఇచ్చి, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవులు ఇవ్వకపోవడం విద్యాధికారుల నిర్లక్ష్యమే. విద్యాధికారులు ప్రైవేటు యాజమాన్యాలకు సందేశం ద్వారా సెలవులు ఇవ్వాలని ఆదేశించాలి. సెలవులు ఇవ్వకుంటే పూర్తి బాధ్యత విద్యాధికారులదే. కలెక్టర్ కూడా చొరవ తీసుకొని, అన్ని విద్యాసంస్థలకు దసరా సెలవులు ఇచ్చేలా పత్రికా ప్రకటన ఇవ్వాలి. ఏదైనా విద్యాసంస్థ సెలవులు ఇవ్వకుండా గురువులను పిలిపిస్తే వారిపై చర్య తీసుకోవాలి.విద్యాధికారుల, ప్రైవేటు యాజమాన్యాల మధ్య సమన్వయం లేకపో వడం వలన ప్రైవేటు గురువులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థి సంఘాలు, గురువుల సంఘాలు సంయుక్తంగా విద్యార్థులకు సెలవులు ఇచ్చారా లేదా పర్యవేక్షణ చేసి, నడుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యాధికారులకు ఫిర్యాదు చేయాలి.

# నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు





**మహబూబాబాద్ సెప్టెంబర్ 19(పి.సి.డబ్ల్యూ న్యూస్):**ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల డోర్నకల్ మండలంలోని అమ్మపాలెం, రామకుంట తండా,తోడేళ్లగూడెం, డోర్నకల్ మరియు తెల్లబండ తండా గ్రామాలలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ డిటిఎఫ్ మహబూబాబాద్ టీంలు సంయుక్తంగా సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది. ఇట్టి దాడుల్లో (05) మంది ముద్దాయిలను అదుపులో కి తీసుకుని వారి పై కేసులు నమోదు చేయడం జరిగింది, తదుపరి వారిని తాసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది.(14) లీటర్ల సారాయి స్వాధీనం చేసుకుని (900)లీటర్ల సారాయి తయారీకి ఉపయోగించే చక్కర పానకం ధ్వంసం చేయటం జరిగింది.ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ లు సి హెచ్. నాగేశ్వర్ రావు,నీరజ ఎస్ ఐ లు చంద్రశేఖర్, అశోక్ కుమార్ ,కిరీటి, మధు, కానిస్టేబుళ్లు యాదగిరి,వెంకటరమణ, శ్రీను,నర్సింగరావు, ఇబ్రహీం పాల్గొన్నారు.

# హెూంగార్డ్ సిబ్బందికి రైన్ కోట్స్, ఉలెన్ జాకెట్స్ అందజేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 19(పి.సి.డబ్ల్యూ న్యూస్):**ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శుక్రవారం రోజున మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డ్ ఆఫీసర్స్ సిబ్బందికి డీజీపీ కార్యాలయం నుండి వచ్చిన రైన్ కోట్స్, ఉలెన్ జాకెట్స్ ఎస్పీ చేతుల మీదగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూహెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఐ భాస్కర్, హెూమ్ గార్డ్ ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరాదరణ కలిగిన బాలలకు విద్య అందించుట అందరి లక్ష్యం






## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ లోని ఎనుమాముల ఎన్టీఆర్ నగర్ నందు మండల ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఇతర రాష్ట్రాల నుంచి వరంగల్ కు వలస వచ్చి తల్లి దండ్రులతో పాటు విద్యా వసతులు లేకుండా ఉండి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బాలలకు శుక్రవారం ఎడ్యుకేషనల్ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యా యులు బద్రి నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఆంటీ హ్యూమన్ ట్రాఫిక్కింగ్ యూనిట్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమంలో భాగంగా పోలీసు మరియు ఇతర శాఖల సహకారంతో బడి బయట ఉన్న పిల్లల్ని, బాల కార్మికులు మరియు నిరాదరణ కలిగిన పిల్లల్ని గుర్తించడం మరియు రెస్క్యూ చేయడం జరిగింది అనంతరం వారి వారి తల్లి దండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు పూర్తి స్థాయి పునరావాసం పిల్లల కు జరగాలంటే వారికి విద్య అందించడమే ప్రాథమిక లక్ష్యం అని దానిలో భాగంగానే ఈ పాఠశాలలో బీహార్ మరియు ఒరిస్సా ప్రాంతం నుంచి వచ్చిన సుమారు 62 మంది పిల్లల్ని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో అడ్మిట్ చేసి వారికి కావలసిన పూర్తి సహకారాలను అందించడం జరుగుతుంది తెలిపారు.ఈ సందర్భంగా హాజరైన బాలలతోటి మాట్లాడుతూ జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకొని దాన్ని సాధించడానికి ప్రయత్నం చేయాలని దాన్ని సాధించడానికి చదువు అనేది ముఖ్య భూమిక పోషిస్తుందని తెలిపారు పిల్లలందరూ ఒక లక్ష్యం తో చదువుకోవాలని సూచించారు. పిల్లల్ని ఎవరైనా తల్లిదండ్రులు గాని వ్యాపారస్తులు గాని పనిలో పెట్టినట్టయితే చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారుఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్టు జోన్ డిప్యూటీ కమిషనర్ పోలీస్ అంకిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఇటువంటి చొరవ తీసుకోవడం అనేది తెలంగాణ రాష్ట్రంలో ప్రథమం అని దీని కొనసాగింపుగా ఇతర వర్క్ సైట్లల్లో కూడా పిల్లలకందరి కీ చదువుకునే లాగున పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని దీనికి దిశగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సాంఘిక సేవా సంస్థ వరంగల్ వారి సహాయంతో పిల్లలకు ఉచితంగా బ్యాగులు పుస్తకాలు మరియు ఇతర సామాగ్రిని అందజేయడం జరిగింది మరియు వలస వచ్చిన బాలుల కొరకు ప్రత్యేకంగా డాన్ బాస్కో సహకారంతో ఇద్దరు టీచర్లను ఏర్పాటు చేశారు వారికి చదువు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నందు మామునుర్ ఏసీపీ వెంకటేష్, ఏనుమాముల ఎస్హెచ్ఓ సురేష్ కుమార్, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వి. వసుధ ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, డాన్ బాస్కో ఎన్జీవో ఫాదర్ కోసి, సంస్థ కో..ఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ, ఎం. అజయ్ కుమార్ యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్ ఐ సుధాకర్, శ్రీనివాస్ రామారావు, భాగ్యలక్ష్మి సమయుద్దిన్, పాషా మరియు ఏనుమాముల పి స్ ఎస్ ఐ లు రాజు, రాజు, సిబ్బంది, తదితరుల తోపాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**హన్మకొండ సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యు న్యూస్):** శుక్రవారం ఎన్నికల సంఘం కార్యాలయం నుండిస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం ఓటరు జాభితాపై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని అన్నారు. ఎస్. ఐ. ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటాను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్ర ఎన్నికల సంగం సూచన మేరకు బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ, సూపర్ వైజర్లు తో క్రమం తప్పక సమావేశాలు నిర్వహించా లని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్. ఐ. ఆర్ పూర్తి చేసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

- జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద




**హన్మకొండ సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యు న్యూస్):** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా..సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పెండింగ్, పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ అంశాలపై చర్చించి కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, గత సమావేశంలో చర్చించి తీసుకొన్న చర్యల గురించి వివరిస్తూ, ప్రస్తుతం 26 కేసు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు.ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించే సమావేశానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓలు సంబంధిత శాఖల అధికారులు హాజరవ్వాలని కలెక్టర్ అన్నారు. గ్రామల్లో గుడుంబా, గంజాయి అరికట్టుటకు ఎక్సైజ్ అధికారులు శ్రద్ధ పెట్టాలని అన్నారు. కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్యలు పరిష్కార దిశగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ఏసీపీ శుభం ప్రకాష్ మాట్లాడుతూఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పని సరిగా పూర్తి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాట్లాడుతూ ప్రతినెలా సివిల్ రైట్స్ డే అధికారులు అందరు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో ఇండ్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని, నల్లబెల్లిలో ఎమ్మార్వో, ఆర్ ఐ ల మధ్య నెలకొన్న అంశంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాల ని, అలాగే ఎస్సీ ఎస్టీలకు మానిటరీ బెనిఫిట్స్ త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ సమీక్ష లో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాం రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య , సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మురళి , డీఈఓ రంగయ్య నాయుడు, డిడబ్ల్యుఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి , ఉమారాణి, ఏసీపీ లు రవీందర్, వెంకటేష్ ఎస్ హెచ్వో లు విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్, చిన్న స్వామి, యాదగిరి, మహేందర్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కెయు బాలికల ఇంజినీరింగ్ కాలేజీలో బతుకమ్మ సంబరాలు

## విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**హన్మకొండ సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యు న్యూస్):**కాకతీయ యూనివర్సిటీ బాలికల ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. పువ్వులను పూజించే తెలంగాణ ఆత్మ గౌరవ పండుగ బతుకమ్మ అని అన్నారు. ప్రపంచం లోనే ఆడ బిడ్డలు పువ్వు లను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే ఉందన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క-సారక్క, చాకలి ఐలమ్మల ధైర్య సాహసాలు ఓరుగల్లు ప్రతీకలుగా నిలిచాయని గుర్తుచేశారు. విద్యార్థినులు అనుకున్నది సాధించాలంటే క్రమశిక్షణ, కష్టపడి చదవడం అవసరమని ఎంపీ ప్రోత్సహించారు. సోషల్ మీడియా వినియోగం, ఏఐ టెక్నాలజీల పట్ల బాలికలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చిన అంగారిక టౌన్ షిప్ అసోసియేషన్ ప్రతినిధులు

- అభివృద్ధి పరచుతాం అని భరోసా ఇచ్చిన సు సుడా చైర్మన్.
- గత ప్రభుత్వంలోనే కనీస వసతులు కల్పించాల్సింది ఉండే.
- ప్లాట్లు అమ్మగా వచ్చిన డబ్బులన్నీ గత ప్రభుత్వం వాడుకుంది.



**తిమ్మాపూర్, సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం రామకృష్ణా కాలనీ లోని అంగారిక టౌన్ షిప్ ప్లాట్ల వేలం ద్వారా వచ్చిన మొత్తం దాదాపు 150 కోట్ల రూపాయలు గత ప్రభుత్వం వాడుకుందని కనీస సదుపాయాలు కల్పించాలన్న సోయి కూడా వాళ్లకు లేదని సు డా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ పెద్దలతో అధికారులతో మాట్లాడి సుడా చైర్మన్ గా శాయశక్తులా కృషి చేస్తున్నానని రెండు కోట్లతో అంతర్గత రోడ్లు ఫార్మేషన్ చేశామని 20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామనీ అప్పుడు అమ్మగా మిగిలిన 32 ప్లాట్లను విక్రయించి వచ్చిన రూపాయలతో అయినా అభివృద్ధి చేయడం కోసం కలెక్టర్ ద్వారా హౌసింగ్ డిపార్ట్మెంట్ అనుమతి కోరామని నరేందర్ రెడ్డి తెలిపారు.

# ఈనెల 23న జరిగే ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**- ఉమ్మడి జిల్లా సదస్సుకు రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య హాజరు**




**గోదావరిఖని, సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్య సమావేశం గోదావరిఖనిలో శుక్రవారం రోజున జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నికల సంఘం పూర్తి స్థాయిలో వైఫల్యం చెందింది. ప్రజాస్వామ్య స్ఫూర్తితో వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం బిజెపి కనుసన్న ల్లో పనిచేస్తున్నది. SIRను దేశవ్యాప్తంగా ప్రవేశ పెట్టేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది ప్రశ్నించే గొంతు లేకుండా అక్రమ కేసులు పెడుతూ అణచివేసే విధానాన్ని అనుసరిస్తున్నది. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను గిరిజనులను చిత్రహింసలకు గురిచేస్తూ ఎన్కౌంటర్ల పేట చంపుతున్నది. ట్రంపు బెదిరింపులకు తలొగ్గుతూ మేకపోతు గాంభీర్యాన్ని మోడీ ప్రభుత్వం ప్రదర్శిస్తున్నది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి భారత దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డ వాతావరణం ఉన్నది. ఈ విషయాలపై ప్రజలకు వివరించేందుకే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో అంతర్గాం మండలం పెద్దంపేటలో ఈనెల 23వ తేదీన కరీంనగర్ ఉమ్మడి జిల్లా సదస్సును నిర్వహిస్తున్నాము ఈ సదస్సుకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.రమ, నంది రామయ్య, హాజరవుతున్నారు. ఈ సదస్సు ను జయప్రదం చేయాల్సిందిగా అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య ఈసంపల్లి రాజేందర్, మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, బుశిపాక దేవయ్య, కలవల రాయమల్లు, పెండ్యాల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# మేలుకో నవతరం సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు...

**- రాజ్యాంగం దేశానికి గుండె లాంటిది మేలుకో నవతరం స్వస్థ వ్యవస్థాపకుడు హైకోర్టు అడ్వకేట్ బిరుదుల ప్రవీణ్ కుమార్...**



**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** మేలుకో నవతరం సంస్థ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనుపురం పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత మీద విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విద్యార్థులకు సీనియర్ గ్రూప్ లో మొదటి, ద్వితీయ, జూనియర్ గ్రూప్ లో మొదటి, ద్వితీయ బహుమతులను, కన్సోలేషన్ బహుమతి కింద జీకే పుస్తకాలను మేలుకో నవతరం సంస్థ వ్యవస్థాపకుడు, హైకోర్టు అడ్వకేట్ బిరుదుల ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు, జి విట్టల్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగం విశిష్ట ను వివరిస్తూ చిన్ననాటి నుండి రాజ్యాంగ విలువలు అర్థం చేసుకుంటే మీ జీవితంలో ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉంటారు. రాబోయే కాలానికి కబోయే ఉత్తమ పౌరులు గా తయారు కావచ్చు, అభివృద్ధి చెందిన దేశంగా భారత్ ఉండాలి అంటే భారత రాజ్యాంగం అందరు చదువాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బి.రమేష్, దేవేందర్, ఏం.శంకర్, ఎన్. రమేష్, కామణి రవీందర్, లక్ష్మీనారాయణ, నిఖిత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్లు ప్రథమ శివాని, ద్వితీయ రక్షిత, జూనియర్స్ మనూష, సాత్విక గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంను మనువాడ శంకర్ సమన్వయం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.



# బతుకమ్మ, దసరా వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

- అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం...





**తిమ్మాపూర్, సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** బతుకమ్మ, దసరా పండుగల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లపై ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఎంపీవోలు, స్పెషలాఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పండుగలు సమీపిస్తున్నందున అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం రోజున బతుకమ్మలు ఆడే ప్రదేశాల్లో కాంతివంతమైన దీపాలు ఏర్పాటు చేయాలని, ఇటీవలి వర్షాలకు రోడ్లపై పడిన గుంతలను వెంటనే పూడ్చి వేయించాలని, ముఖ్యంగా డ్రైనేజీల్లోనే కాకుండా రోడ్లపైన నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బతుకమ్మల నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. బతుకమ్మల నిమజ్జనం రోజున ఆభరణాల అపహరణ వంటి సంఘటనలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నందున పోలీసు అధికారులు తగిన బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. పండుగల సమీపిస్తున్నందున ప్రత్యేకాధికారులు తమకు కేటాయించిన గ్రామాలను పర్యటిస్తూ సమస్యలను తనతోపాటు పై అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. ఆయా సమస్యలను వెంటనే సంబంధిత శాఖల అధికారులందరికీ చేరేలా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి నర్సింహాచార్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వి.వి. వరలక్ష్మి, కె. ప్రవీణ్, వై.శశికళ, తహసీల్దార్లు కె.విజయ్ కుమార్, కె.శ్రీనివాస్ రెడ్డి, పి.చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్ మంజుల భార్గవి, ఏఈఈలు ఎ.రాజేశ్, కె.వెంకన్న, ఎ.మౌనిక, ఇరిగేషన్ ఏఈఈలు ఎండీ ఆస్మా, వి.గంగాధర్ రావు, ఈ.రాజ్ కుమార్, ఏఈ కార్తీక్, మిషన్ భగీరథ ఏఈ రమేశ్, ఎఈఈ ఎం.విలాస్, తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, పోలీస్ సబ్ ఇన్ కె.శ్రీకాంత్ గౌడ్ (ఎల్ఎండి కాలనీ), స్పెక్టర్లు కె.స్వాతి (మానకొండూర్), జి.నరేందర్ రెడ్డి (గన్నేరువరం), బి.సౌమ్య(బెజ్జంకి)తోపాటు వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అధికారులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.


# మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి...

**- జమాతే ఇస్లామీ ఎక్స్ పో-2025ను ప్రారంభించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ గులాం అహ్మద్**





**కరీంనగర్, సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్ తరాలకు వారసత్వంగా భావించి, కుల, మతాలకతీతంగా, గురుతరమైన బాధ్యతతో తెలియపరచాలని, ఈ బృహత్తర కార్యక్రమాన్ని జమాతే ఇస్లామీ హింద్ చేపట్టడం అభినందనీయమని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం నగరంలోని సర్కస్ గ్రౌండ్ లో మహ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 నుండి 21 వరకు మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఎక్స్ పో 2025ను ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సుడా చైర్మన్ కోమటిరెడ్డినరేందర్ రెడ్డిలు కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్ లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రవక్త యొక్క భోదనలు తెలిపే విధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు, మానవీయ కోణంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల అంశాలు తిలకించడం జరిగింది. అనంతరం గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త సూక్తులు యావత్తు మానవాళికి అనుసరణీయమని, ఆయన చెప్పిన మార్గంలో నడిపించే విధంగా ఈ ఎక్స్ పో ఏర్పాటు చేయడం భవిష్య తరాలకు మహమ్మద్ ప్రవక్త చరిత్రను కుల మతాలకతీతంగా తెలియపరచడం సంతోషదాయకమని, ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు షోహైబ్ అహ్మద్ ఖాన్ ప్రతినిధులు మహమ్మద్ ఖైరుద్దీన్, ఉమేర్ అహ్మద్ ఖాన్, ఇస్ హాఖ్, నయిమ్, తన్వీర్ అహ్మద్ ఖాన్, సయ్యద్ మెయిన్ అహ్మద్, సయ్యద్ జుబేర్ అహ్మద్, లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ముస్తాక్ అలీ, నవాబ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ఫసియోద్దీన్ నవాబ్, ఎంఐఎం నాయకుడు అబ్బాస్ సమీ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసమే అంగన్వాడీ కేంద్రాలు...


**- అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**





**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని అడిషనల్ కలెక్టర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. కరీంనగర్లోని 48వ డివిజన్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, పిల్లల మానసిక వికాసాహానికి దోహదపడే ప్రోగ్రాములు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ డీ.అనూప్ కుమార్, సిపిఓ అధికారిని, వరి సిబ్బంది, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రణవ్, మెప్మ సీఈఓ స్వప్న, ఆర్.పిలు రమాదేవి, ఉమాదేవి, వనిత, ఏఎన్ఎం పులమ్మ అంగన్వాడీ టీచర్ వనజ , పిల్ల తల్లులు పాల్గొన్నారు.

# మాజీ డిప్యూటీ మేయర్‌కు ఘన స్వాగతం పలికిన డివిజన్ అధ్యక్షులు..



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా పర్యటనకు వెళ్లిన బిఆర్ఎస్ 55 వ డివిజన్ మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ లు, అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని నేడు కరీంనగర్‌కి విచ్చేసిన సంద ర్భంగా వారికి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించింది, పులా గుత్తిలను బహుకరించిన బిఆర్ఎస్ 55 వ డివిజన్ అధ్యక్షులు.

# రేణుకకు రూ. 4 లక్షల ఆర్థిక సాయం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఫరూక్ నగర్, సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** షాద్ నగర్‌లోని ఫరూక్ నగర్ మండలం వెల్జర్ల తాండకు చెందిన రేణుక అనే మహిళకు మానవతా దృక్పథంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిఫార్సు మేరకు కంపెనీ నుండి సాయం అందజేశారు. వెల్చుర్ల తాండకు చెందిన రేణుక అనే మహిళ భర్త మోహన్ నాయక్ ఇటీవల వ్యక్తిగత కారణాలవల్ల ఆత్మహత్యక్ పాల్పడ్డాడు. అయితే రేణుక కుటుంబం రోడ్డుపై పడింది. ఈ సందర్భంగా బాధితురాలు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆశ్రయించగా ఆయన హైదరాబాద్ సిలిండర్ కంపెనీ వర్గాలతో మాట్లాడారు. మానవతా దృక్పథంతో కంపెనీలో పనిచేసిన మోహన్ నాయక్ కు ఆర్థిక సహకారం అందించాలని ఎమ్మెల్యే సిఫార్సు చేయగా కంపెనీ వర్గాలు దీనికి అంగీకరించాయి. వెంటనే నాలుగు లక్షల రూపాయలు బాధితురాలు రేణుక కు అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితురాలు రేణుకకు నాలుగు లక్షల రూపాయల చెక్కును గ్రామస్తుల నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. నందిగామ మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి తదితర స్థానిక నాయకులు ఉన్నారు.

# హెచ్ఎం డబ్ల్యూఎస్ అండ్ ఎస్బి సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ మెట్టు

**● డివిజన్ పరిధిలోని డ్రైనేజీ,నాల,మ్యాన్ హెూల్స్ సమస్యలపైన సమగ్ర పరిశీలన ● సమస్యలు ఉన్న చోట్ల తక్షణ మరమ్మత్తు చర్యలకు ఆదేశం**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని డ్రైనేజీ, నాలాలు,మ్యాన్ హెూల్స్, రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీరు సమస్యలను అరికట్టేందుకు శుక్రవారం పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పటాన్చెరు డివిజన్ పరిధిలోని మార్కెట్ రోడ్డులో గల హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి కార్యాలయంలో ఆ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు డివిజన్ పరిధిలోని చాలా చోట్ల డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడం వల్ల మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో త్రాగు నీటి పైపులు పలు చోట్ల లీకేజీల వల్ల ఈ కలుషిత నీరు త్రాగు నీటిలో కలుస్తుందని అన్నారు.దీని వల్ల ప్రజలకు డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు ప్రబలుతాయని, అందువల్ల ప్రజల ఆరోగ్యానికి చాలా ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే డ్రైనేజీ మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.డివిజన్ పరిధిలోని పలు చోట్ల డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ పైన మూతలు తీసి ఉండడం, పలు చోట్ల అసలు మూతలే లేకపోవడంతో, ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లన్నీ జలమయమై ఎక్కడ మ్యాన్ హెూల్స్ ఉన్నాయో తెలియడం లేదని, దాని వల్ల ప్రజలు పొరపాటున మ్యాన్ హెూల్స్ గుంతలో పడిపోయే ప్రమాదం ఉంది కాబట్టి ఎక్కడెక్కడ మ్యాన్ హెూల్స్ లేవో పరిశీలించి వెంటనే మూతలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలపై సోమవారం లోపు సమగ్ర పరిశీలన చేపట్టి, సమస్యలపై యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలని, లేని యెడల ప్రజలకు జరిగే ప్రమాదానికి హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్బి శాఖ సిబ్బంది, అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని, వారిపైన కేసులు కూడా నమోదు చేయవలసి వస్తుందని కార్పొరేటర్ హెచ్చరించారు.మనందరం ఉన్నది ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ,వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకునేందుకే కాబట్టి ఎవరి పనులు వారు సక్రమంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి జి ఎం శివక్రిష్ణ మేనేజర్ అరుణ్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్టి డైరీ ఆవిష్కరణ

**వాజేడు,సెప్టెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** వాజేడు మండల విద్యా వనరుల కేంద్రంలో పి ఆర్ టి యు తెలంగాణ డైరీ ని ములుగు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కాకర్లపూడి విక్రాంత్ మండల విద్యాశాఖ అధికారి శ్రీ వెంకటేశ్వరరావు గార్లు ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోరిక రామన్న నాయక్ గారు , పి ఆర్టీ యు తెలంగాణ వాజేడు మండల అధ్యక్షులు శ్రీ సతీష్ గారు ప్రధాన కార్యదర్శి సంధ్య గారు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పోరిక రామన్న నాయక్ మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారి నాయకత్వంలో సంఘం ప్రతి జిల్లాలో బలపడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.

# సీఎం సహాయ నిధి పేదల ఆరోగ్యానికి పెన్నిధి

**లబ్ధిదారులకు రూపాయలు 5,79,500 విలువ గల చెక్కులు పంపిణీ**

**పంపిణీ చేసిన పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నిజమైన సంజీవనిగా మారిందని పటాన్చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ అమ్మీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఆయన నివాసంలో 11 మంది లబ్ధిదారులకు రూపాయలు 5,79,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటం, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి నిజమైన వరప్రసాదం, ఇప్పటి వరకు వందలాది కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాయన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి అర్హుడికి సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ ఆర్థిక సహాయం మా కుటుంబానికి పెద్ద ఊరటను ఇచ్చిందని, చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించినందుకు శ్రీనన్నకి,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు" తెలిపారు.

# పండగకు ఊరెళ్తున్నారా.. జరభద్రం..!

# సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ

**దసరా పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ పరిమిత వేగంలో ప్రయాణించండి**

**మద్యం సేవించి వాహనం నడపరాదు**

**రాత్రి పూట డ్రైవింగ్‌లో ప్రత్యేక శ్రద్ధ వహించండి**

**పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి..**

**జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఐపిఎస్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** దసరా పండగ సెలవుల దృష్ట్యా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు సొంత గ్రామాలకు కానీ, ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారాని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఐ.పి.ఎస్ అన్నారు. ప్రయాణాలలో హెల్మెట్, సీట్ బెల్ట్ దరించి, పరిమిత వేగంలో వెళ్లాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సూచించారు. జిల్లా ప్రజలకు పోలీసు వారు తగు సూచనలు చేశారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.ఊళ్ళకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలి.ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి.ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది.ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి.అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి.సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్ లలో మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలో నైనా గుర్తించడానికి వీలుగా ఉంటుంది అని సూచించారు.

# కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తన జన్మదినం పురస్కరించుకొని కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ తన పుట్టినరోజును పురస్కరించుకొని వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆర్థిక అభివృద్ధి సాధించాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆశీర్వాదం ఎల్లప్పుడూ తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ సీనియర్ నాయకులు నరం బిక్షపతి పటేల్ పాల్గొన్నారు.



# స్వాతంత్ర సమరయోధుడి కుటుంబానికి న్యాయం చేయండి

**● 79వ స్వాతంత్ర్య భారతంలో సమర యోధులకు న్యాయం కరువు! ● చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ! ● ప్రజావాణిలో రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి వినతి! ● సానుకూలంగా స్పందించిన చిన్నారెడ్డి! ● న్యాయం చేయాలని ములుగు ఆర్డీఓకు పోన్ ద్వారా ఆదేశం!**



**హన్మకొండ సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యు న్యూస్):** స్వాతంత్ర సమరయోధుడు కంజర్ల కమలాకర్ రావు కుటుంబానికి న్యాయం చేసి వారికి కేటాయించిన భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేసి హద్దులు నిర్ణయించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాదు లోని ప్రజావాణిలో భాగంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి బాధితులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు కంజర్ల కమలాకర్ రావు చేసిన సేవలకు గాను ఆయన భార్య కంజర్ల చుక్కమ్మకు ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో 10 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం కేటాయించిందని, 2021లో ఈ భూమికి హద్దులను కూడా నిర్ణయించారని నాటి నుండి సదరు భూమిలో బాధిత కుటుంబీకులు వ్యవసాయం చేసి పంటలు పండించుకుంటున్నారని ఈ భూమికి పట్టాదార్ పాసు పుస్తకాలు మంజూరు చేయడంలో స్థానిక తహసిల్దార్, ఆర్డీవో, రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, అలసత్వాన్ని ప్రదర్శిస్తూ బాధితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చుంచు రాజేందర్ చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన చిన్నారెడ్డి ములుగు ఆర్డీఓ వెంకటేష్ కు ఫోన్ చేసి బాధితులకు వెంటనే న్యాయం చేయా లని ఆదేశించారు. స్వాతంత్ర సమర యోధుల కుటుంబానికి అండగా ఉంటానని తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్ మండలం నూతన తహసిల్దార్‌గా మహమ్మద్ ఇక్బాల్

**హన్మకొండ సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం నూతన తహసీల్దార్ గా మహమ్మద్ ఇక్బాల్ నియమితులయ్యా రు. ఈ మేరకు శుక్రవారం బదిలీ ఉత్తర్వులు వెలు వరించారు. ఇక్బాల్ ప్రస్తుతం వరంగల్ మండల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కాగా గతంలో ఖిలా వరంగల్ మండల తహసిల్దార్ గా పని చేసిన బండి నాగేశ్వర రావుపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయ న్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి, అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అనంతరం ఖిలా వరంగల్ ఇంచార్జి తహశీల్దార్ గా ఉన్న శ్రీకాంత్ వచ్చారు. ప్రస్తుతం బదిలీలో భాగంగా వారు వరంగల్ మండలం తహశీల్దార్ గా బదిలీ అయ్యారు. కాగా ఇక్బాల్ బదిలీ సందర్భంగా సహచర సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఖిలా వరంగల్ మండల పరిధి లోనూ ఆయన ఎంతో సమర్థ వంతంగా ప్రజా సేవలు అందిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.




## వామ్మో.. ఇదేం రహదారి !






**ములుగు జిల్లా,సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరు నాగారం-కమలాపురం మధ్య ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. జీడివాగు సమీపంలో లోలెవెల్ కల్వర్టుపై ఇనుప చువ్వలు బయటికి తేలి ప్రమాదకరంగా మారాయి. ఇసుక లారీలు, ఆర్టీసీ బస్సులు, నిత్యం ఈ మార్గం గుండా మణుగూరు, భద్రాచలం, ఖమ్మం వెళ్తుంటాయి. కాగా, ఇనుప చువ్వలతో ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు వాపోతున్నారు. గతంలో ఇక్కడ అనేక రోడ్డు ప్రమాదాలు జరిగిన ఘటనలు సైతం ఉన్నాయని, అధికారులు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

## ప్రమాదకరంగా వట్టి వాగు మూల మలుపు





**ములుగు జిల్లా,సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరు నాగారం మండలం శాపల్లి వట్టి వాగు మూల మలుపు అత్యంత ప్రమాదకరంగా మారిందని స్థానికులు అంటున్నారు. బాగా మూల మలుపు ఉండటం, వర్షాకాలం కావడంతో మొత్తం రోడ్డు వైపు చెట్లు భారీగా పెరిగి చిన్నబోయినపల్లి నుంచి వచ్చే వాహనాలు కనపడకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి చెట్ల కొమ్మలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# పేద విద్యార్థుల భవిష్యత్తు చీకటిలోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**విద్యా - వైద్య రంగాలను నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.**
**- బతుకమ్మ చీరలకు కేటాయించిన శ్రద్ధ విద్యా - వైద్య రంగానికి ఎందుకు లేదు?**
**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**
**- రియంబర్స్మెంట్ ఫీజుల ఆలస్యం విద్యార్థుల కలలను అడ్డుకుంటోంది.**
**- స్కాలర్షిప్ లభించక సర్టిఫికెట్లు కూడా కోల్పోతున్న విద్యార్థులు.**
**- హాస్టళ్లకు సొంత భవనాలు లేక విద్యార్థుల వసతి అసురక్షితం.**
**- పౌష్టికాహారం, తాగునీటి లేమితో ఇబ్బందులు పడుతున్న హాస్టల్ విద్యార్థులు.**
**- ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది, ఔషధాల కొరత ఎ పేదలకు నరకయాతన.**
**- విద్య -వైద్య రంగల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు డిమాండ్**
**- నిర్లక్ష్యం కొనసాగితే ఉద్యమాలు తప్పవని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ హెచ్చరిక.**

**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 19(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సిపిఐ ఎంఎల్ న్యూడెమో పార్టీ కార్యాలయంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యలపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, పేద విద్యార్థుల భవిష్యత్తు చీకటిలో మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పంపిణీపై ఎంత శ్రద్ధ చూపుతుందో, అంత శ్రద్ధ విద్యా%-%వైద్య రంగాలపై చూపడం లేదు అని అన్నారు. రియంబర్స్మెంట్ ఫీజులు, స్కాలర్షిప్‌లు నెలల తరబడి విడుదల చేయక విద్యార్థులను కష్టాల్లోకి నెట్టేస్తున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు చదువు ఒకే ఆయుధం. కానీ ఈరోజు పరిస్థితులు చూస్తే చదువు కంటే అప్పులు, నిరాశలు ఎక్కువయ్యాయి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు పూర్తి చేసుకుని ఒక కళాశాల నుండి మరో కళాశాలకు మారాలనుకునే విద్యార్థులను కాలేజీ యాజమాన్యం మీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ రాలేదు డబ్బులు కట్టి సర్టిఫికెట్లు తీసుకో పోమని వేధిస్తున్నారు అని తెలిపారు. ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో పేద విద్యార్థులు తమ సర్టిఫికెట్లు కూడా పొందలేక ఫీజు కట్టలేక మధ్యలోనే చదువులు ఆపాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. "పేద పిల్లల భవిష్యత్తును ఇలా తాకట్టు పెట్టిన ప్రభుత్వం, తల్లిదండ్రుల ఆవేదనను కనీసం గమనించడం లేదు. పేదరికం వల్లే వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు వదిలేస్తున్నారు. ఇది సమాజానికి ప్రమాదకరం" అని హెచ్చరించారు. హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని దేవేందర్ గమండిపడ్డారు. హాస్టళ్లకు సొంత భవనాలు లేవని, అద్దె భవనాల్లో విద్యార్థులు అతి కష్టాలతో ఉంటున్నారని వివరించారు. సురక్షితమైన నీరు, ఆరోగ్యకరమైన ఆహారం, పాఠశాలలకు సౌకర్యవంతమైన రవాణా లేకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్న హాస్టళ్లకు తక్షణమే నిధులు కేటాయించి శాశ్వత భవనాలు నిర్మించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. వైద్యరంగంలోనూ అదే పరిస్థితి నెలకొన్నదని, పేదల ఆరోగ్యాన్ని కాపాడే బదులు ప్రభుత్వ ఆసుపత్రులు సిబ్బంది కొరతతో, ఔషధాల కొరతతో వాడుకలో లేవని మండిపడ్డారు. "ప్రతి గ్రామానికి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి. వైద్య సదుపాయాలు అందరికీ హక్కు" అని ఆయన అన్నారు. ప్రభుత్వం తక్షణమే విద్యారంగం, వైద్యరంగం, హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని గట్టిగా డిమాండ్ చేశారు. లేకపోతే పిడిఎస్యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు నవీన్, విక్రమ్, పవన్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఐ సుమతికి వినతి పత్రం అందజేసిన యువ రైతులు

**● యూరియా పంపిణీలో అవకతవకలు - అర్హులైన రైతులకు నష్టం ● రూ.266కే ఇవ్వాల్సిన యూరియాను రూ.300 వసూలు - యువ రైతుల ఆగ్రహం ● అదనంగా వసూలు చేసిన డబ్బును రైతులకు తిరిగి చెల్లించాలి ● ఒకరికి ఐదు బస్తాలు - మరొకరికి ఒక్క బస్తా కూడా రాక నిరసన. ● "అధికారుల నిర్లక్ష్యం, అవినీతి రైతు బతుకును దెబ్బతీస్తుంది. ● యువ రైతులు పర్శబోయిన మహేష్, కొప్పెర రామన్న**



**మహబూబాబాద్ జిల్లా (సిరోలు) సెప్టెంబర్ 19 :(పి.సి.డబ్ల్యూ న్యూస్)** మండలంలో యూరి యా పంపిణీ అవకతవకలపై సిరోలు మండల తహశీల్దార్ కార్యాలయంలో యువ రైతు లు పర్శబోయిన మహేష్, కొప్పెర రామన్న లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సుమ తికి వినతి పత్రం అందజేశారు. సిరోలు మండలంలోని కాంపెల్లి సొసైటీలలో రైతులకు యూరియా పంపిణిలో అధికా రులు ఇష్టారాజ్యంగా నిబంధ నలకు విరుద్ధంగా అవకతవ కలకు పాల్పడ్డారని సమగ్ర విచారణ జరపాలని తహశీల్దా ర్ కు వివరించారు. స్పందించి న సిరోలు తహశీల్దార్ సమగ్ర విచారణ జరుపుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యువరైతులు మాట్లాడుతూ. ప్రభుత్వం సబ్సిడీ ధరకు అందించాల్సిన యూరియా బస్తాలు కొంత మంది అధికారుల నిర్లక్ష్యం,అవినీతి కారణంగా అర్హులైన రైతులకు చేరడం లేదని తీవ్ర ఆరోపణ లు చేశారు. భూమి పరిమాణం, సాగు పంటల ఆధారంగా సరైన కేటాయింపులు జరగక పోవడంతో కొంత మంది రైతులకు ఒక్క బస్తా కూడా దొరకకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. "సబ్సిడీ పేరుతో ప్రభుత్వం ఇచ్చే సాయం రైతులకు చేరక పోవడం దురదృష్టకరమని, కాంపెల్లి సొసైటీలో ఒకే వ్యక్తికి ఐదు బస్తాల వరకు ఇవ్వడం, ఇంకొంతమందిని పూర్తిగా విస్మరించడం జరిగింది. ధర విషయంలో కూడా రైతులను మోసం చేశారు. రూ. 266కే ఇవ్వాల్సిన యూరియాను "చిల్లర" లేదు అంటూ రూ. 300 వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. "రైతు బతుకుతో ఇలా ఆటలాడటం అసహనం కలిగిస్తోంది. చిల్లర లేదంటూ రూ. 34 అదనంగా వసూలు చేయడం స్పష్టమైన దోపిడీ. ఈ అన్యాయం పై వెంటనే విచారణ జరిపి, అదనంగా వసూలు చేసిన డబ్బును రైతులకు తిరిగి చెల్లించాలి"అని హెచ్చరించా రు. రైతు కోసం ప్రభుత్వం ఇస్తున్న ప్రతి రూపాయి రైతు చేతికి చేరాలి. అధికారులు, సొసైటీ సభ్యులు కలిసి ఇలా రైతులను మోసం చేయడం సరికాదన్నారు. రైతుల పంట వివరాలు మండల వ్యవసా య అధికారుల దగ్గర లేవా ఇష్టం వచ్చినట్లుగా ఆన్లైన్ రావడం లేదనే షాక్ లతో రైతుల(తంబు)వేలిముద్ర, భూమి పత్రాలు లేకుండా టోకెన్లతో ఇష్టారాజ్యంగా యూరి యా పంపిణి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యవ సాయ అధికారులు తమకు దగ్గర ఉన్న రైతులకు మూడు నుండి ఐదు బస్తాలు ఇచ్చారని ఆరోపణలు వస్తున్నాయని, అలాగే ప్రభుత్వం సబ్సిడీ ద్వారా పెసరా,కంది తది తర విత్తనాల పంపిణిలో అవకత వకలు జరిగాయని సమగ్ర విచా రణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్తి ఆధా రాలతో కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

# రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**● రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాని అందించాలి ● కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి యూరియాను తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలి ● రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు ● బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నామా సైదులు, సిపిఎం మండల నాయకులు పిట్టల వెంకన్న**



**మహబూబాబాద్ కురవి సెప్టెంబర్19(పి.సి.డబ్ల్యూ న్యూస్):** రైతులకు యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఐ రైతు సంఘం అనుబంధ సంస్థ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు నామా సైదులు, సిపిఎం మండల నాయకులు పిట్టల వెంకన్న కన్నా లు అన్నారు. శుక్రవారం కొరివి మండలం బలపాల గ్రామంలో రైతులకు యూరియా ఇవ్వాలని గ్రామపంచాయతీ సెంటర్లో సిపిఐ సిపిఎం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం అనుబంధ సంస్థ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు నాగేశ్వరరావు బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు నామా సైదులు సిపిఎం మండల నాయకులు పిట్టల వెంకన్న కన్నాలు మాట్లాడుతూ కేంద్రం నుండి యూరియా తెప్పించడంలో బిజెపి కేంద్ర మంత్రులు పూర్తిగా విఫలం చెందాలని, వరి పంట పొట్టకు వస్తున్న సమయంలో యూరియా కొరత ఏర్పడడంతో పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాని అందించాలని తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు ఉండి కూడా రైతు కష్టాలను తీర్చడంలో పూర్తిగా విఫలం చెందారని, ఇప్పటికైనా రైతులు ఇబ్బంది పడకుండా తక్షణమే యూరియాని అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కూడా కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి యూరియాను తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని లేని పక్షంలో రెండు మూడు రోజులలో రైతులను సమీకరించి రైతులతో భారీ ధర్నా నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి రామ, గాని రవి, రేపాకుల పాపయ్య, మాజీ ఎంపీటీసీ బత్తుల వెంకన్న, సిపిఎం నాయకులు పున్న వెంకన్న, కేసరి లాలయ్య, రంగారావు రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత, వ్యర్థాలు లేని గ్రామంగా తీర్చి దిద్దుదాం: ఎంపీడీవో రవి



**● సిద్దాపూర్ గ్రామంలో స్వచ్ఛత ఈ సేవ 2025 కార్యక్రమం**

**హన్మకొండ సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజల భాగస్వామ్యం, పండగ ఉత్సాహంతో పర్యావరణహిత, వ్యర్థాలు లేని వేడుకలకు కొత్త ప్రమాణాలను నెలకొల్పాల ని హసన్ పర్తి మండల ఎంపీడీవో రవి అన్నారు. హసన్ పర్తి మండలం సిద్దాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు, స్వచ్ఛత ఈ సేవ 2025 కార్యక్రమ ప్రతినిధి సంపత్ కుమార్ ఆధ్వర్యం లో చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన వహించగా ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో రవి విచ్చేసి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ- 125 వ మన్ కీ బాత్ ఎపిసోడ్, 31 ఆగస్ట్ 2025 న స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవ (ఎస్ హెచ్ఎస్) 2025 తొమ్మిదో ఎడిషన్ కు వేదిక సిద్ధమైంది. సెప్టెంబర్ 17న ప్రారంభమై అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున ముగిసేలా 15 రోజుల పాటు నిర్వహించబోయే స్వచ్ఛతా కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ భారత్ మిషన్ స్వచ్ఛత సేవా కార్య క్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల చేతులు కడుక్కోవడం, స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. విద్యార్థులచే శ్రమదాన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్వచ్ఛభారత్ ప్రతినిధి సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భాగస్వాములై పిల్లల నుంచి పెద్దల వరకు స్వచ్ఛత పైన అవగాహన పెంచి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మేడ యాదగిరి, పాఠశాల ప్రదానోపాధ్యాలు, ఉపాధ్యాయులు, పాఠశాల, ఈజీఎస్, సిబ్బంది, విద్యార్థినీలు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీస్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి...



**సుల్తానాబాద్,సెప్టెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రోజున పెండం జంపన్న తండ్రి నర్సయ్య వయస్సు 36 సం" వృత్తి ఓనర్ కం డ్రైవర్ అఫ్ ట్రాక్టర్ అండ్ ట్రైలర్ నివాసం గొల్లపల్లి గ్రామం, సుల్తానాబాద్ మండల్, పెద్దపల్లి జిల్లా కు సంబంధించిన వ్యక్తి గొల్లపల్లి వాగు నుండి అక్రమంగా, ఇసుకను దొంగతనముగా తరలిస్తున్న సమయంలో కరీంనగర్ రూరల్ పి.ఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏ నిరంజన్ రెడ్డి పట్టుకొని కేసు నమోదు చేయనైనది మరియు మూడు రోజుల క్రిందట దర్శనాల లక్ష్మణ్ తండ్రి మల్లయ్య, 35 సం", మున్నూరుకాపు, వృత్తి ఓనర్ కమ్ డ్రైవర్ నివాసం గొల్లపల్లి గ్రామం, సుల్తానాబాద్ మండల్, పెద్దపల్లి జిల్లా వ్యక్తి ఇంతకు ముందే ఎలాంటి చట్ట వ్యతిరేక చర్య చేపట్టకుండా లక్ష రూపాయల పూచికత్తు పై బైండ్ ఓవర్ చేయగా మరల ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడగా అతడి తగిన చర్యతీసుకొమ్మని తహసీల్దార్ కి రిక్విషన్ ఫైల్ చేయనైనది.

# ఘన సన్మానం



**హన్మకొండ సెప్టెంబర్ 19 (పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని ఎంపీపీఎస్ చింతగట్టులో బి. యాదగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహించి ఎస్ ఏ పదోన్నతిపై వెళు న్న సందర్భంగా యాదగిరి కి వీడుకలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సబితా ఏఏపిసి చైర్మన్ పి. రజిని ఎండిఎం మరియు విద్యార్థులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు ఏర్పాట్లను త్వరగా సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఈనెల 21వ తేదీన వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు-హాజరు కానున్న మంత్రులు**



**హన్మకొండ సెప్టెంబర్ 19 (పిసిడబ్ల్యు న్యూస్):** బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్ల ను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారుల ను ఆదేశించారు. శుక్రవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకల ఏర్పాట్ల, నిర్వహణపై మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన హనుమకొండలోని చారిత్రక దేవాలయమైన వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయం తో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు, సౌండ్ సిస్టం, తాగునీరు, పోలీస్ బందోబస్తు, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొన నున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమ కొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేటి యువత రేపటి యువతరానికి ఆదర్శం కావాలి: కల్వకుంట్ల కవిత

**యువత రాజకీయాల్లోకి రావాలి**



**హైదరాబాద్ సెప్టెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పృథ్వీతేజ, సన్నీ యాదవ్, సుధీర్ గౌడ్ అనేకమంది యువ నాయకులు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి కండువా కప్పి పార్టీలోని కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ జాగృతి స్టూడెంట్ వింగ్ అధ్యక్షునిగా పృథ్వీతేజ ను నియమించారు. తెలంగాణ జాగృతి స్టూడెంట్ వింగ్ రాష్ట్ర అధ్యక్షునిగా రాము యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కవితక్క పోరాటం అందరికీ తెలుసునని అనుకున్నది సాధించేంత వరకు వెనకడుగు వేయబోరని తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణను సాధించడంలో కీలక పాత్ర పోషించిన కవితక్క 42 శాతం బీసీ బిల్లును ఆమోదించే వరకు ఎక్కడ తగ్గేదే లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎక్కడ నెరవేర్చడం లేదని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం కవితక్కతోనే సాధ్యమని కవితక్క ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిని ముందుకు తీసుక పోవడానికి వివిధ పార్టీల నుంచి నాయకులు కవితక్క ఆధ్వర్యంలో పని చేయడానికి ముందుకు వస్తున్నారని ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి అన్నారు.

# అభివృద్ధి అంతా కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యం

**స్పీకర్ నోటీసులకు జవాబిస్తా**

**నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్న**

**ఎలాంటి పదవులు ఆశించలేదు, అడుక్కోలేదు**

**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**హన్మకొండ సెప్టెంబర్ 19 (పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ ఫిరాయింపు ఆరోపణల పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జారీ చేసిన నోటీసులకు త్వరలో సమాధానం ఇస్తానని ఆ తర్వాత భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేల పిరాయింపుల గురించి బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శల పై శుక్రవారం హనుమకొండ లో మీడియా సమావేశం నిర్వహించారు. పదేళ్ల పాటు సాగిన బీఆర్ఎస్ పాలనలో 36 మంది ఎమ్మెల్యేలను తన పార్టీలో చేర్చుకొని అందు లో ఇద్దరికీ మంత్రి పదవులు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. నాడు ఆ పని చేయించ కుండా ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ఫిరాయింపు ఎమ్మెల్యే లను ఎందుకు తప్పుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో విలువలను దిగజార్చి ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకుంటున్న టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఇతరుల పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. తాను పదవుల కోసం ఎవరిని బతిమాలికోలేదు అన్నారు గతంలో తానేమి అడగక పోయినా కేసిఆర్ ఢిల్లీ నుంచి పిలిపించి డిప్యూటీ సీఎంగా చేశారని గుర్తు చేశారు. పార్టీ మారడం వ్యక్తి గతంగా తనకు ఇష్టం లేకపోయినా నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఎన్ని వ్యక్తిగత దూషణలు వచ్చిన వారికి భయపడనని స్పష్టం చేశారు. తన రాజకీయ జీవితానికి స్టేషన్ఘన్పూర్ ప్రజలే కారణమని కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. గత 15 సంవత్సరాలుగా నియోజక వర్గానికి జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో అభివృద్ధి పనులకు వేగవంతం చేశానని పేర్కొన్నారు కేవలం 21 నెలల కాలంలోనే 1,025 కోట్ల కు పైగా నిధులు తెచ్చానని తద్వారా నీటి పారుదల, విద్యా, వైద్యం, విద్యుత్ రంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు దేవాదుల ప్రాజెక్టు పనుల ద్వారా నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి గోదావరి జలాలు అందించడమే లక్ష్యమని హామీ ఇచ్చారు ఈ అభివృద్ధి అంతా కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యమందని కొనియాడారు.

# బీసీలను ఆ మూడు పార్టీలు మోసం చేశాయి

**బీసీలకు బడ్జెట్లో లక్ష కోట్లు కేటాయించాలి**

**టిఆర్పి రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న**

**టిఆర్పి వరంగల్ డిక్లరేషన్ విడుదల**



**హన్మకొండ సెప్టెంబర్ 19 (పిసిడబ్ల్యు న్యూస్):** కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి రెండేళ్లు అవుతున్న కామారెడ్డి డిక్లరేషన్ పట్టించుకోలేదని బీసీలకు కాంగ్రెస్ సహా బీఆర్ఎస్ బిజెపి మోసం చేశాయని తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆరోపించారు. హన్మకొండ లోని హరిత కాకతీయ హొటల్లో శుక్రవారం విలేకరుల సమావేశంలో వరంగల్ డిక్లరేషన్ను ప్రకటించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తాము పది అంశాలను ఏజెండా పెట్టుకుని ముందుకు సాగుతున్నా మన్నారు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను జాతిపితగా గుర్తించాలని నిర్ణయించామన్నారు. బీసీ లకు ప్రతి సంవత్సరం లక్ష కోట్లు బడ్జెట్ ను ప్రభుత్వం కేటాయించాలని లేదంటే అధికారం లోకి వచ్చిన తర్వాత కేటాయిస్తా మన్నారు అలాగే కొండా లక్ష్మణ్ బాపూజీకి భారత రత్న ఇవ్వాలని రెండవ అంశంగా పెట్టుకున్నా మన్నారు. జనాభా దామాషా ప్రకారం విద్యా వైద్యం తదితర రంగాలలో రిజర్వేషన్ పెట్టాలని కామన్ మినిమం లో పెట్టామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ప్రతి సం..20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి కనీసం రెండు వేల కోట్లు కూడా ఖర్చు పెట్ట లేదు అన్నారు. గడచిన పదేళ్ల కాలంలో కాంగ్రెస్ గత పదేళ్ల కాలం అధికారంలో ఉన్న టిఆర్ఎస్ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బీసీలను మోసం చేశాయని అన్నారు. బీసీలలో భూమి లేని కుటుంబాలు 18 లక్షలు ఉన్నాయన్నారు తాము అధికారంలోకి వస్తే భూమి లేని బీసీలకు రెండు ఎకరాల భూమి ఇస్తామన్నారు విద్య ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తా మన్నారు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు ప్రతి ఒక్కరికి ఉచిత విద్య వైద్య సేవలు కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని మహిళలకు సముచిత స్థానం కల్పిస్తా మన్నారు వరంగల్ ను రెండవ రాజధానిగా తాము అధికారం లోకి వస్తే చేస్తామన్నారు రాష్ట్రంలో బీసీలను బీసీ ఉద్యోగులను అణిచి వేయాలని చూస్తే ఊరుకోమన్నారు వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ యాదవ్, హరి శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వట్టి జానయ్య యాదవ్, పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులను అదనంగా పెంచాలి

**అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య**



**చిట్యాల సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జమ్మికుంట వరకు అదనంగా బస్సును పెంచాలని డిఎం ని కోరడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య జయశంకర్ జిల్లా ఆర్టిసి డిఎం ని కోరారు. చిట్యాల మండల కేంద్రం లో మల్లయ్య మాట్లాడుతూ నిర్వహించిన ఆర్టీసీ డిపో డిఎం డయాలింగ్ లో భాగంగా డిఎం గారి ఫోన్లో కోరడం జరిగిందని తెలిపారు . ఉన్న ఒక బస్సు టైం కు రాక ప్రజలు ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. వారి ఇబ్బందులను గుర్తించి డిఎం గారు రేగొండ వయా చల్లగరిగ చిట్యాల నుండి జమ్మికుంట వరకు పెంచాలని కోరడం జరిగిందని అన్నారు దానికి స్పందించి డిఎం గారు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# ఎమ్మెల్యే శంకర్ ఔదార్యం..!

**రూ. 2లక్షల నెలసరి వేతనాన్ని మహిళల ఉపాధి శిక్షణకు అందజేత**


**ఫెమినా మహిళ సేవామండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానాకు చెక్ అందజేసిన ఎమ్మెల్యే**

**ఎమ్మెల్యే శంకర్ నిర్ణయం పట్ల హర్షం**



**షాద్ నగర్,సెప్టెంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫెమినా మహిళ సేవామండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానాకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ఒక నెల వేతనానికి సంబంధించి చెక్కు రూపకంగా మహిళల ఉపాధి శిక్షణ కోసం అందజేశారు. షాద్ నగర్ నియోజకవర్గం మహిళా మణులకు మరియు ఆడపిల్లలకు తమ జీవితంతో ఉపాధి పనులు నేర్చుకుని తద్వారా జీవితంలో ఆర్థికంగా రాణించడానికి సయ్యద్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్నటువంటి ఉమెన్ ఓరియంటెడ్ ఇన్కమ్ జనరేట్ చేసుకునేందుకు కోర్సులకు ఉచితంగా నేర్చుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆలియా సుల్తానాకు రెండు లక్షల రూపాయల చెక్కును అందించడం జరిగిందనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సోమవారం రోజున ప్రారంభించబోతున్నారనీ మైనారిటీ మహిళలతో పాటు కుల మతాలకు కు అతీతంగా వయస్సు పరిమితి లేకుండా విద్యార్హత ప్రమాణాలు లేకుండా నేర్పించడానికి ముందుకొచ్చినటువంటి ఫెమినా మహిళా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా, సబియా సుల్తానాకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. **ఎమ్మెల్యే గారిది గొప్ప మనసు** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఉపాధి శిక్షణ నిమిత్తం వారి వేతనం నుండి 2 లక్షల రూపాయలు వితరణ చేయడం ఎంతో గొప్ప విషయమని వారి గొప్ప మనసుకు మహిళలు పిల్ల కాలం గుర్తుంచుకుంటారని షాద్ నగర్ సెమినా బ్యూటీ పార్లర్ వివాహకురాలు ఆలియా సుల్తానా తెలిపారు. 300 మందికి బ్యూటిషన్ టైలరింగ్ మగ్గం వర్క్ నేర్పించి ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధి రంగాల్లో నిలదొక్కుకునే విధంగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆలియా సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# మోహన్‌లాల్ యాక్షన్ విశ్వరూపం.. ఆకట్టుకుంటున్న 'వృషభ' టీజర్




పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న 'వృషభ' చిత్రంతో ప్రేక్షకులను పలకరించేందుకు మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ సిద్ధమయ్యారు. ఈ సినిమా నుంచి తాజాగా విడుదలైన టీజర్, ఇందులో ఆయన పోషించనున్న పాత్రపై అంచనాలను పెంచుతోంది. పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం నుంచి వచ్చిన టీజర్ సినీ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. యాక్షన్ ప్రధానంగా సాగిన ఈ టీజర్‌లో మోహన్‌లాల్ శక్తిమంతమైన యోధుడిగా కనిపించారు. భారీ విజువల్స్, ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ టీజర్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రాన్ని దీపావళి పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో పండుగ బరిలో 'వృషభ' ఓ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. నంద కిషోర్ దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని పలు ప్రముఖ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, ఏవీఎస్ స్టూడియోస్, ఆశీర్వాద్ సినిమాస్ వంటి సంస్థలు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉన్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్ సహా పలువురు నిర్మాతలు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ టీజర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.

# విషాదంలో కోలీవుడ్.. ప్రముఖ కమెడియన్ రోబో శంకర్ కన్నుమూత



తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ హాస్యనటుడు, విలక్షణ నటుడు రోబో శంకర్ (46) గురువారం రాత్రి చెన్నైలో కన్నుమూశారు. కొంతకాలంగా కాలేయం, కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన, ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తతో కోలీవుడ్ దిగ్భ్రాంతికి గురైంది. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంతాపం ప్రకటిస్తున్నారు. గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రోబో శంకర్‌కు ఇటీవల పచ్చకామెర్లు సోకాయి. దీంతో ఆయన పరిస్థితి మరింత క్షీణించింది. గురువారం ఇంట్లో స్పృహ తప్పి పడిపోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆయనకు భార్య ప్రియాంక, కుమార్తె ఇంద్రజ ఉన్నారు. ఇంద్రజ కూడా 'బిగిల్' చిత్రంతో నటిగా పరిచయమయ్యారు. స్టాండప్ కమెడియన్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన శంకర్, 'కలక్క పోవతు యారు' అనే టెలివిజన్ షోతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. రోబోలా డ్యాన్స్ చేస్తూ ప్రేక్షకులను అలరించడంతో ఆయనకు 'రోబో శంకర్' అనే పేరు స్థిరపడింది. 'మారి', 'విశ్వాసం' వంటి అనేక చిత్రాల్లో తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను మెప్పించారు. 'సొట్టా సొట్టా ననైయుతూ' ఆయన నటించిన చివరి చిత్రం. రోబో శంకర్ భౌతికకాయాన్ని అభిమానుల సందర్శనార్థం చెన్నైలోని ఆయన నివాసంలో ఉంచారు. ఆయన అంత్యక్రియలు ఈ రోజు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# స్టార్ బాయ్.. ఈసారి డిఫరెంట్ ఛాయిస్..!




స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ.. డీజే టిల్లు ముందు వరకు అతన్ని ఎవరు పట్టించుకోలేదు. కానీ ఎప్పుడైతే డీజే టిల్లు వచ్చిందో అతని రేంజ్ మారిపోయింది. ఆ సినిమాలో జస్ట్ డైలాగ్స్ తోనే ఆడియన్స్ ని ఫిదా అయ్యేలా చేశాడు సిద్ధు. ఆ క్రేజ్ తో టిల్లు స్క్వేర్, జాక్ సినిమాలు చేశాడు. టిల్లు స్క్వేర్ అనుకున్నట్టుగానే 100 కోట్లు కొట్టగా జాక్ మాత్రం పెద్ద షాక్ ఇచ్చింది. జాక్ సినిమా విషయంలో అన్ని వేళ్లు హీరో సిద్ధు వైపే చూపించాయి. బొమ్మరిల్లు భాస్కర్ రాసుకున్న కథలో సిద్ధు ఇన్వాల్వ్ మెంట్ ఎక్కువ అవ్వడం వల్లే అవుట్ పుట్ అలా వచ్చిందన్న టాక్ వినిపించింద్. జాక్ ఇచ్చిన షాక్ తో సిద్ధు.. ఐతే జాక్ ఇచ్చిన షాక్ తో సిద్ధు జాగ్రత్త పడుతున్నాడు. ప్రస్తుతం నీరజ కోన డైరెక్షన్ లో తెలుసు కదా సినిమా చేస్తున్నాడు సిద్ధు. ఆ సినిమా నెక్స్ట్ మంత్ రిలీజ్ కాబోతుంది. ఇక ఈ సినిమా తర్వాత ఒక డిఫరెంట్ సినిమా చేయబోతున్నాడట. పరదా సినిమా డైరెక్టర్ ప్రవీణ్ కండ్రేగుల డైరెక్షన్ లో సిద్ధు సినిమా ఉంటుందని టాక్. సినిమా బండితో సెన్సేషన్ అనిపించిన ప్రవీణ్ రీసెంట్ గా సమంత నిర్మాణంలో శుభం సినిమా చేశాడు. అది ఓకే అనిపించుకుంది. ఐతే రీసెంట్ గా వచ్చిన పరదా మాత్రం నిరాశపరచింది. సినిమాను అసలు జనాలు పట్టించుకోలేదు. ప్రవీణ్ కూడా ఆ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు కానీ వర్క్ అవుట్ కాలేదు. ఐతే ఈసారి స్టార్ బాయ్ సిద్ధుతో ప్రవీణ్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఇది అటు సిద్ధుకి, ఇటు ప్రవీణ్ ఇద్దరికి కూడా మంచి అటెంప్ట్ అయ్యేలా ఉంటుందట. ఈ సినిమా డిఫరెంట్ కాన్సెప్ట్ తో వస్తుందని అంటున్నారు. త్వరలోనే సినిమా అనౌన్స్ మెంట్ ఇంకా మిగతా డీటైల్స్ వెల్లడిస్తారని తెలుస్తుంది. అసలు సిసలైన టాస్క్.. ప్రవీణ్ కండ్రేగుల సిద్ధు జొన్నలగడ్డ డెఫినెట్ గా ఈ కాంబో మూవీ ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. ఐతే డిఫరెంట్ గా సినిమా తీయడం వరకు కాదు సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడమే ఇప్పుడు అసలు సిసలైన టాస్క్ గా మారింది. మరి ఈ విషయంలో ఈ కాంబో మేకర్స్ ఎలాంటి స్టెప్ తీసుకుంటారో చూడాలి. సిద్ధు జొన్నలగడ్డ తెలుసు కదా తర్వాత బడాస్ అనే సినిమాతో పాటు కోహినూర్ అనే మూవీ కూడా చేస్తున్నాడు. వీటితో పాటు ప్రవీణ్ తో సినిమా కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తుంది.

# దాని కోసమే ఇప్పటికీ చదువుతూనే ఉన్నా!



జీవితంలో ఎప్పుడు ఎవరేం చేసినా ఒక పర్పస్ ఉంటుంది. ఆ పర్పస్ తోనే ఎవరైనా ఏదైనా చేస్తూ ఉంటారు. పిల్లలు, టీనేజర్స్ గా ఉన్నప్పుడు చదువుకుంటే, పెద్దవాళ్లయ్యాక జాబ్ చేస్తూ కెరీర్ లో ముందుకెళ్తుంటారు. కానీ కొందరు మాత్రమే వయసుతో సంబంధం లేకుండా ఎంత పెద్దైనప్పటికీ ఏదొకటి చదువుతూ ఉంటారు. అలాంటి వారిలో నటి వాసుకి ఆనంద్ కూడా ఒకరు. తొలిప్రేమకు ఉత్తమ సహాయనటిగా నంది అవార్డు టీవీ ఇండస్ట్రీలో కెరీర్ ను మొదలుపెట్టిన వాసుకి ఆనంద్, తొలి ప్రేమలో పవన్ కళ్యాణ్ కు సోదరిగా నటించి సినీ రంగ ప్రవేశం చేశారు. ఆ సినిమాలో తన నటనకు గానూ ఆమెకు ఉత్తమ సహాయ నటిగా నంది అవార్డు కూడా దక్కింది. 23 టీవీ సీరియల్స్ లో నటించిన దేవకి, ఆ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని అన్నీ మంచి సకునములే సినిమాతో తిరిగి మూవీస్ లోకి వచ్చారు. ఆ తర్వాత పలు సినిమాలు, సిరీస్‌ల్లో నటించి తన నటనతో ఆడియన్స్ ను మెప్పించిన వాసుకి, గతేడాది వచ్చిన 90s వెబ్‌సిరీస్ తో అందరి మనసుల్ని గెలుచుకున్నారు. ఆ తర్వాత ఫ్యామిలీ స్టార్ సినిమాలో కనిపించిన వాసుకి తాజాగా బ్యూటీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా తెరకెక్కిన ఈ సినిమాలో నరేష్, వాసుకి కీలక పాత్రల్లో నటించారు. బ్యూటీ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటూ వాసుకి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసుకుంటున్నారు. అందులో భాగంగానే తాను ఇప్పటికీ స్టూడెంట్ అనే విషయాన్ని వెల్లడించారు. ఎంటర్‌ప్రెన్యూర్ అవాలని ఫైనాన్స్%ఉ% బ్యాంకింగ్ లో ఎంబీఏ చేశానని చెప్పిన వాసుకి, సైకాలజీ పై ఇష్టంతో సెల్ఫ్ డెవలప్‌మెంట్ కోసం పీహెచ్‌డీ చేస్తున్నానని చెప్పారు. తాను కేవలం అకాడమీ పుస్తకాలే కాకుండా సైకాలజీకి సంబంధించి రైటర్స్ రాసిన బుక్స్ ను కూడా చదువుతానని ఆమె తెలిపారు.

# ఆరు క్రేజీ ప్రాజెక్టులతో సిద్ధమైన సుకుమార్ రైటింగ్స్



పుష్ప, పుష్ప-2 చిత్రాలతో జాతీయ స్థాయిలో దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకున్న దర్శకుడు సుకుమార్. ప్రస్తుతం ఆయన రామ్‌చరణ్‌తో త్వరలో తెరకెక్కించబోయే సినిమా స్క్రిప్ట్ వర్క్‌లో బిజీగా ఉన్నారు. కథా చర్చలు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సెట్స్ మీదకు వెళ్లనుంది. 'రంగస్థలం' లాంటి విజయవంతమైన చిత్రం తరువాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రూపొందనున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి. కాగా ప్రస్తుతం సుకుమార్ తన సొంత సంస్థ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో రూపొందబోయే ఆరు ప్రాజెక్టులను కూడా ఒకే చేశారని తెలిసింది. త్వరలోనే వాటిని కూడా ఒక్కొక్కటిగా సెట్స్ మీదకు తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నారట. ఒకవైపు దర్శకత్వంతో పాటు మరో వైపు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌ను స్థాపించి నిర్మాతగా కూడా సుకుమార్ సినిమాలు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సుకుమార్ రైటింగ్స్ సంస్థ పది వసంతాలను పూర్తిచేసుకుంది. ఈ పదేళ్ల కాలంలో కుమారి 21ఎఫ్, విరూపాక్ష,ఉప్పెన, 18 పేజెస్, పుష్ప-2, గాంధీ తాత చెట్టు వంటి చిత్రాలను ఇతర పేరొందిన సంస్థలతో కలిసి నిర్మించింది.
వీటితో పాటు ప్రస్తుతం రామ్‌చరణ్-బుచ్చిబాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది', నాగచైతన్య, 'విరూపాక్ష' దర్శకుడు కార్తిక్ దండు కలయికలో తెరకెక్కుతోన్న సినిమాతో పాటు వచ్చే ఏడాది సెట్స్ మీదకు వెళ్లనున్న రామ్‌చరణ్-సుకుమార్ కాంబో సినిమాకు కూడా సుకుమార్ రైటింగ్స్ భాగస్వామిగా ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాదు సుకుమార్ రైటింగ్స్‌లో ఓకే చేసిన ఆరు స్క్రిప్టులు కూడా నిర్మాణానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలు సుకుమార్ రైటింగ్స్ బ్యానర్ పైనే తెరకెక్కడానికి సిద్ధంగా ఉన్నాయట. అయితే ఈ చిత్రాల్లో నటించే నటీనటులు ప్రస్తుతానికి ఫైనల్ కాలేదు.



# నటన వదిలేయాలన్న షరతుతో పెళ్లికి నో చెప్పా

'కహో నా ప్యార్ హై', 'గదర్' వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న బాలీవుడ్ సీనియర్ నటి అమీషా పటేల్, తన వ్యక్తిగత జీవితం గురించి, ముఖ్యంగా తాను ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడానికి గల కారణాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కేవలం తన కెరీర్ కోసమే ఎన్నో పెళ్లి ప్రతిపాదనలను తిరస్కరించినట్లు ఆమె వెల్లడించారు. ఇటీవల ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో 50 ఏళ్ల అమీషా పటేల్ ఈ విషయాలపై మాట్లాడారు. తనను పెళ్లి చేసుకోవాలనుకున్న చాలా మంది, పెళ్లి తర్వాత నటన పూర్తిగా మానేసి, ఇంటికే పరిమితం కావాలని షరతు పెట్టారని ఆమె తెలిపారు. అయితే, తన కెరీర్‌ను అంత సులువుగా వదులుకోవడానికి ఇష్టపడక, అలాంటి ప్రతిపాదనలను సున్నితంగా తిరస్కరించినట్లు స్పష్టం చేశారు. ప్రేమించే వ్యక్తులు కెరీర్‌లో రాణించడానికి ప్రోత్సాహం ఇవ్వాలని ఆమె

# 'శ్రీనన్న అందరివాడు'

## తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిగా సుమన్ : త్వరలో 'శ్రీనన్న అందరివాడు' బయోపిక్!




తెలంగాణ రాజకీయాల్లో కీలక నేతగా, ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జీవిత ప్రస్థానం వెండితెరపై ఆవిష్కృతం కానుంది. ఆయన జీవిత కథ ఆధారంగా ఓ బయోపిక్ తెరకెక్కుతుండటం ప్రస్తుతం ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో పొంగులేటి పాత్రను ప్రముఖ సీనియర్ నటుడు సుమన్ పోషించనున్నారు. ఈ సినిమాకు 'శ్రీనన్న అందరివాడు' అనే పేరును ఖరారు చేశారు. మంత్రి పొంగులేటి వ్యక్తిగత జీవితంలోని ముఖ్య ఘట్టాలతో పాటు, ఆయన రాజకీయ ప్రయాణాన్ని కూడా ఈ చిత్రంలో సమగ్రంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. ఒక సాధారణ స్థాయి నుంచి కీలక రాజకీయ నేతగా ఆయన ఎదిగిన తీరును ఈ చిత్రంలో ప్రధానంగా ఆవిష్కరించనున్నారు. ఈ చిత్రానికి బయ్య వెంకట నర్సింహ రాజ్ దర్శకత్వం వహించనున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, అస్సామీ భాషల్లో తెరకెక్కనుంది. కాగా, నటుడు సుమన్‌కు ఇది 103వ చిత్రం.